# * అరెస్టులు - ఆంక్షలు *

**బొంబాయి:**

సోషలిస్టు పి. రామమూర్తి తంజావూరుజిల్లా లోని తన స్వగ్రామమునకు వెళ్లి అచ్చటనే యుండవలసినదిగా, మదరాసు ప్రభుత్వంవారు, ఆయన బొంబాయిలో వుండే వుత్తర్వు అంద జేశారు.

★

**అలహాబాదు:**

జాతీయవార సందర్భంలో వివిధ స్థానిక భవ నాలమీద జాతీయపతాకము నుంచడానికి ప్రయ త్నించి 21 మంది 3 నెలల కఠిన శిక్ష కు గురైనారు.

★

స్థానిక ఫార్వర్డు బ్లాకువారు రైల్వేస్టేషను మీద కాంగ్రెసుపతాకాన్ని వుంచడానికి ప్రయ త్నించి 11 గురు అరెస్టయినారు.

★

**జంషడ్పూరు:**

ఏప్రెల్ 12 న శ్రీ నారాయణ జాగారు, కార్మిక నాయకులు, సింగభూమి ఫార్వర్డు బ్లాకు కార్యదర్శి, రక్షణచట్టం ప్రకారం అరె స్టయినారు.

★

**ఝాన్సీ:**

నారాయణదాసుగారు, మరొక కాంగ్రెసు ప్రచారకుడు అరెస్టయినారు.

★

**ఇటావా:**

జాతీయవారోత్సవ సందర్భంలో, ఫార్వర్డు బ్లాకు కార్యవర్గ సభ్యులు 12 గురు అరెస్టు చేయ బడ్డారు.

★

**డేరాడూను:**

సిగరెటు ఫ్యాక్టరీ సమ్మెకట్టులో బనిజేయు చున్న సం॥ రాష్ట్ర పార్లమెంటరీ కార్యదర్శి అజిత ప్రసాదు జైనుగారు, పూలుసింగ్ ఎం. ఎల్. ఏ., ఎ. కె. ముఖర్జీగార్లు అరెస్టయినారు.

★

**రాష్ట్రాలలో నుండరాదు:**

పి. నిరంజనచక్రవర్తిగారిని బెంగాలులో 24 పరగనాలలో నుండరాదని తరిమివేశారు. సకె లెమ్మని బీహారులో బొగ్గుగనుల సమ్మెలో పాల్గొని కాలక్షేపణ చేస్తుంటే, బీహారు రాష్ట్రం నుండి వెళ్ళిపోవలెనని తే 13 దీన ఉత్తరువు చేశారు.

★

**తిరువాన్కూరు:**

కాంగ్రెసు వామపక్షీయుడు, భా. కాం. సంఘ సభ్యుడైన కె. పి. జార్జిగారిని తిరువాన్కూరు సంస్థానంలో, రక్షణ చట్టంక్రింద వరూరులో అరెస్టుచేసి నిర్బంధంలోనుంచారు.

★

**నంద్యాల:**

జాతీయవార సందర్భమున యీ జిల్లాకు వచ్చి దిన దుర్గా కృష్ణమూర్తిగారిని గుంటూరుజిల్లా కొలమట్లు గ్రామమున నిర్బంధించుమని వుత్తర్వు నంపినారు. పెదరు 10 లు యిన్వబడునని తెలుప బడినది. కృష్ణమూర్తిగారు కొలమట్లుకు బయలు దేరివెళ్లారు.

★

**నరసాపురం.**

ఈతాలూకా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్య దర్శి బంగారం గారికి 10-4-40 తేదీన వెంప గ్రామం కదలరాదని యింటర్న మెంటు ఆర్డరు జారీచేశారు.

★

**బాపట్ల.**

శ్రీ కప్పగంతుల శ్రీరామ మూర్తిగారిని ఏప్రెల్ 13 వ రక్షణ చట్టంక్రింద అరెస్టుచేసి ఒంగోలుకు పంపారు.

★

**కాశీ.**

ప్రభుత్వ భవనంపై కాంగ్రెసుజండా సెగుర వేయ ప్రయత్నించి 5 గురు అరెస్టయినారు.

★

**కలకత్తా.**

కాంగ్రెసు వామపక్షనాయకులు పలువురిని 13 తేదీన అరెస్టుచేశారు. అందులో సత్యరంజన బక్షి, పెం॥ రా॥ ఫార్వర్డుబ్లాకు కార్యదర్శి ఫార్వర్డు పత్రిక సంపాదకులునగు డా॥ భూపాల బోస్, హెచ్. యం. ఘోషు, భసేను, మున్న గువారు గలరు.

★

**మైసూరు:**

మైసూరులో తగ్గూరు రామచంద్రరావుగారు యుద్ధ ప్రతికూలోపన్యాస మొసంగి నందులకు అరెస్టుచేశారు.

★

**త్రిపురి సంస్థానం:**

తక్షణమే సంస్థానం వదలి పోవలసినదని 14-వ తేదిన అఖారంలో 4 వాలంటీర్లకు సంస్థానం నోటీసులిచ్చారు.

★

**ఢిల్లీ:**

ఢిల్లీరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి బల సింగు, కార్మిక నాయకుడు రామచంద్రరావుగార్లు అరెస్టరునారు.

★

**సార్గోడా:**

పంజాబులోని యీ గ్రామంలో రైఫెన్సులేని మందుగుండు ఆయుధాలు దొరికినందున ఆర్గురిని అరెస్టుచేశారు.

★

**కోమిల్లా:**

కవీంద్రమోహన గోస్వామివద్ద నిషిద్ధ గ్రంథం దొరికినందున 2 సం॥ కఠినశిక్ష విధించారు.

★

**ఢక్కా:**

ఇచ్చట ఫార్వర్డుబ్లాకుకు చెందిన వకీలు శేషచంద్రనందగారిని, అమరచంద్రనంద, శ్రీఠం ద్రగార్లను అరెస్టుచేశారు. వారి యిండ్లు గూడా సోదా చేయబడినవి.

## రంగాగారి నిర్బంధము

### గాంధి మహాత్ముని సలహా

ప్రొ. రంగాగారి నిర్బంధముగూర్చి హరిజన పత్రికలో మహాత్మా గాంధీగారిలా వ్రాశారు.

"రంగాగారిని చాలాకాలమునుంచీ నేనెరు గుదును. చాల స్థైర్యము, సత్స్వభావము గలవా రు. కాని తలమగా చెప్పరాని విషయములు జెప్పను; చేయరానిపనులు అకాలములో చేయు ను. ఇది వారిలోని విచిత్రప్రకృతి. యింటర్న మెంటు వుత్తర్వును తాను ఉల్లంఘించ నిశ్చ యించినట్లు నాకు తంతి మూలముగ దెల్పారు. నాకు వ్యవధి యున్నచో నుత్తర్వును శిరసా వహించియున్నచో తానెంతక్రమశిక్షణాపరుడో ప్రపంచమునకు చాటియుండెడివాడు. ఇప్పుడన లంఘించిన పద్ధతివలన ఆయన ఉద్యమమునకు చెరుపుచేసి, తప్పు ఆదర్శమును జూపారు.

రంగాగారు నా సలహా నంగీకరింతు రెడల, తాను కాంగ్రెసు క్రమశిక్షణకు వ్యతిరిక్తముగ వ్యవహరించితిననియు, అందుకు పశ్చాత్తాపబడు చుంటిననియు, తనను వదలినచో సంతోష ముతో నిడుబ్రోలుకు బోయి, యింటర్న మెంటు వుత్తర్వు రద్దుజేయువరకు అచటనే నివసింతుదు నని అధికారులకు తెలుపవలసినదిగా సలహా యిస్తాను"

## జోధపురం సంస్థానం పరిస్థితులు

### డా॥ పట్టాభిగారి ప్రకటన.

ఏప్రెల్ 11-వ తేదీన యీ సంస్థానంలోని స్టేటు కాంగ్రెసు వర్కింగు 4 తేదీని అరెస్టు చేశారు. మార్వారు అర్జి నెమ్మక్రింద బందీవాలం టీరు జకలవారికి శిక్షలు విధించారు.

### ప్రజామండలి అక్రమసంఘమని ప్రకటన.

ఈసంస్థానం ప్రజామండలిని లోకపరిషత్తు అంటారు. ఈమండలివారు మార్వారులో శాం తికి భంగము కలిగిస్తున్నారనీ, ప్రభుత్వంమీద ప్రజలకు ద్వేషం కలిగిస్తున్నారనీ, కాబట్టి 8-3-33 వ 78 నోటిఫికేషను ప్రకారం జోధ పూరు ప్రజామండలి, దాని శాఖాసంఘాలు అక్ర మసంఘాలనీ, జోధపూరు మహారాజు గారు వుత్త రువు చేశారు.

మహారాజావారు సవ్వరి నలు విరాడంబరులు ప్రజలపైని దయగూడా గలరు. ఈయన పరిస్థితి. ఇక ఏమివున్నా వురోహితుల్లో వుంది. వారి చెప్పడుమాటలరలోనే రాజుగారిలాటి వుత్తరువు చేశారు.

జాగీర్దారులందరు, మండలి వర్కర్లను కని పెట్టి వుండవలెనని, దర్బారువారు వుత్తర్వులు పంపారు. కాబట్టి జాగీర్దారులింకా చలాయిస్తా రు. అన్నివిధాలా ఆక్రమాలు కఠిన శాసనాలు చేస్తారు.

ఇప్పటి సంస్థానంలో 14 అరెస్టయినారు. ఇందులో పకరు, భారతసంస్థానాల ప్రజా సం ఘము ప్రధానకార్యదర్శి జయనారాయణ వ్యాసు గారు.

### మార్పు.

కోవూరు తాలూకా కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశము రైతు, కూలీ సంఘ వర్కిం గు కమిటీల సమావేశము కలసి యీ నెల 21-వ తేదీ నెల్లూరులో కాంగ్రెసు ఆఫీసులో సమావేశ మగును. అల్లూరులో జరుగదు! ఈమార్పును గమ నించి 21-వ తేదీ ఉదయం 8 ఘంటలకు నెల్లూరు జిల్లా కాంగ్రెసు ఆఫీసుకు సభ్యులందరు రాగోరు చున్నాను.

యస్. సంకరయ్య,
కార్యదర్శి.

## నెల్లూరుజిల్లా సహస వ్యవసాయకూలీల సభ

### తే 28-4-40 ది.

పై మహాసభ నెల్లూరు టౌనుహాలులో 28-4-40 ది ఆదివారం పగలు 11 గం॥ జరుగును. దీనికి సుప్రసిద్ధ దేశభక్తులు శ్రీపట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహిం తురు. శ్రీ ప్రకాశంపంతులువారు ప్రారంభింతురు—

తెలుగువారు సభకు రాప్రార్థన.

ఇట్లు,
—వెన్నెలకంటి రాఘవయ్య వగైరా.


చీల్చి చెండాడగలశక్తి



నరములకు తరుగని బలమునీయగల వరము

అమృత

కేసరి కుటీరం • రాయపేట • మద్రాసు.

# ఆణిముత్యాలు

ఏమైనా, యిప్పటివలె అనంతంగా యింగ్లాండు హిందూదేశంమీద పెత్తనం యెల్లా యుంచడం, అటు యుండియూ కుగాని, ఇటు యింగ్లాండుకుగాని క్షేమకరంగాదు.

(మాంచెస్టరు గార్డియన్ పత్రిక)

*

స్వర్గీయ దీనబంధు ఆండ్రూసును గూర్చి:—

ఇట్టి గొప్పవ్యక్తి, మిత్రభావం, సద్భావం పుట్టినదే ఉదార పురుషుడు అస్తమించినాడంటే నమ్మడానికే వీలులేకుండా వుంది. వీరి పేరును తలచినంతమాత్రాన్నే, వీరు అనేక రంగాలలో దీనులకోసం ఎంతపాటుబడి సేవ చేసినారో, ఎంత దీక్షతో ఆపనిచేసినారో, ఒక్కసారి స్మరణకు వస్తాయి.

(పండిత నెహ్రూ)

*

అందులో యిటువంటి యుద్ధ సమయంలో యీ వుభయ దేశాలమధ్య ఎట్టి సంఘర్షణ పుట్టినా అది అత్యంత ప్రమాదకరమైన ఈ ప్రసంగమునకే దారితీస్తుంది!

(మాంచెస్టరు గార్డియన్ పత్రిక)

*

సమస్తాంధ్రనాటక కళాపరిషత్సభలో:—

గద్యపద్యములు పకుగు పేకలవలె కలిసి నాటకమునకు స్నిగ్ధతను గూర్చవలయును. ప్రతియాలాపనయు పెల్లుబికి రక్తి గట్టింపవలె. నాటకములలోని భావములు, గీతములు అట్లే పోషించి ఔచిత్యమును పోషింపవలయును.

(బెజవాడ రామచంద్రారెడ్డిగారు)

*

శీతనగం మొదలు సేతువువరకుగల ఈ భారతదేశం ఏకఖండంగా వుండేటట్లు చూడడం మన ప్రధానాశయం. జిన్నా మహాశయుడున్నా, అతని ముస్లిం లీగున్నా ఎంతగా పారికార్యం పరిహరించినా మనం ఆవిషయంలో సంకల్ప సిద్ధులంకావడం మనవిధి.

(సర్. కె. వి. రెడ్డినాయుడుగారు)

*

"శాంతిసంపాదనమే స్త్రీల విధి. కులాల నడుమ శాంతి, దేశాలనడుమ శాంతి, స్త్రీలు పూనుకోనిదే ప్రపంచంలో శాంతి సుస్థిరం కాదు. పురుషులు విఫలులైన యీచోట కూడా స్త్రీలు నెగ్గగలరు. ఏమంటే స్త్రీలు జాతిని వెలయించే మాతృమూర్తులు"

—శ్రీమతి సరోజినీదేవి.

*

సమస్తాంధ్ర నాటకకళా పరిషదాహ్వాన సంఘాధ్యక్షోపన్యాసంలో:—

మా యిది గండకారణ్యము. శ్రీకృష్ణ సేన రాయల పుణ్యమున, యీతని పరిపాలన కాలములో, మాకీకొండవీడు, జనవాసమున కొంకెంత యోగ్యమై గంజిగ్రాసు అవకాశము లభించినది. కృష్ణ గోదావరాద్యాది పుణ్యనదీ తరంగ మాలికా డోలికల నూతలూగి సౌఖ్యమున పారవశ్యతనొందుచుండిన మిమ్ములను సృష్టిపరిపాలనా ధురీణుడగు శ్రీమహావిష్ణువంశ సంభూతుడైన దాశరథి పరమపవిత్ర పాదధూళి సోకని మీ రాళ్ల సీమకు గంపెడాశతో రాకేసితిమి, మహారాజాపాడా రాముని కేవలము కందమూల ఫలాదులతోనే సృష్టిపరిచి ధన్యతగాంచిరి. నేడు మిమ్ములనందరెట్లు సృష్టిపరచి ధన్యులు గావలయునో తెలియకున్నది.

—టి. జయకీర్తి

*

"పురుషులతో బాటు స్త్రీలును దేశాభ్యుదయమునకు పాటుబడి తీరవలయును. స్త్రీలనుకాదని పురుషులుమాత్రమే దేశ సౌభాగ్యమునకు గాని దేశ స్వాతంత్ర్యమునకు గాని పెనుగు లాడుట సాధ్యమా! అన్ని విషయముల పురుషులతో బాటు స్త్రీలు ముందంజ వేయుటవసరము.

—శ్రీమతి తుర్లపాటి రాజేశ్వరమ్మ

*

"మోహనా! (గాంధిగారిని సంబోధించి) స్వరాజ్యం వస్తోంది. బ్రిటను భారతదేశాలవారు మనఃపూర్వకంగా కోరితే అదివస్తుంది" అని తన మరణశయ్యమీద పరుండి దీనబంధు ఆండ్రూసుగారు చెప్పారు.

—మహాత్మ గాంధి.

## గ్రంధసమీక్ష.

"మౌలానా అజాద్ జీవితచరిత్ర" అను 30 పేజీల పుస్తకమును ఆంధ్రలోకమునకు చిరపరిచితులైన శ్రీ కోమాండూరి శఠగోపాచార్యులు గారు తెలుగున రచించారు.

వీరిభాష వ్యవహారిక ధోరణిలోనుండి సుబోధ గ్రాహ్యముగా నున్నది.

మౌలానా అజాద్ గారి జీవితచరిత్రవంతను "ఆయన పేరు ప్రతిష్టలకు ప్రాకులాడడు. సరికదా, తాను ప్రాముఖ్యమునకు వచ్చుట కిష్టపడని సౌమ్యుడు, వినమ్రుడు, సాత్వికభావుడు, రాజకీయ కోలాహలములోబడక, ఆత్మసాధనకు, లోకసంస్కృతి శుద్ధికొనే నిరంతరము కృషి చేయుచలనును." అను మాటలలో నిమిడ్చారు.

పుస్తకంలో 7 వ శతాబ్దము మొదలుకొని, ఖిలాఫత్ ఉద్యమము పుట్టినది దాని ఆదర్శములు అదిపొందిన వివిధవ్యవస్థలు, గాంధి యితర నాయకులాయుద్యమమునకు తోడ్పడునంతవరకు, ముచ్చటగా మూడుముక్కలలో 5 వ అధ్యాయములో వ్రాయబడినది.

అజాద్ జీవితచరిత్రతో 1920 సం॥ మొదలుకొని జిన్నాగారు భారతదేశమును రెండుముక్కలుగా జేయవలె నన్నంతవరకు కాంగ్రెసు చరిత్ర జోడింపబడినది.

ఈగ్రంథంలో అజాద్ గారి రాజకీయ చరిత్రయే గాక, తదితరచరిత్రగూడా వ్రాయబడినది.

మొత్తంమీద పుస్తకము ఆకర్షణీయమై, పఠన యోగ్యమైనున్నది.

శ్రీ శఠగోపాలచార్యులుగారు, వకీలు, కాకినాడ అడ్రసుకు వ్రాసిన గ్రంథము బడయగలరు. వెల 6 అణాలు మాత్రమే.

## ఆండ్రూసుగారి అస్తమయం

దీనజనుల పాలిటికి ఆప్తబంధువైన సి. యఫ్. ఆండ్రూసుగారు కొలది కాలమునుండి అనారోగ్యములో నుండి, కలకత్తాలో చికిత్సపొందుచుండిరి. కాని దురదృష్టవశాత్తు 4 వ తేది రాత్రి కాలధర్మం నొందారు.

వీరిమరణవార్తకు ఖిన్నుడుగాని భారతీయుడే యుండడు. వీరల జన్మచే ఆంగ్లేయుడైనను, భారతదేశహిత వనగతము చేసుకొని 35 సం॥ నుండి ఏకదీక్షతో ప్రపంచములోనున్న భారతీయులందరికి అపారసేవ జేసిరి.

ఈఅమూల్య భారతీయ సేవకుని మరణవార్తవిని గాంధి, టాగూర్, నెహ్రూ, మొదలైన భారత నాయకులందరు తమ విచారమును ప్రకటించారు.

"ఆంగ్లేయులందరిలోకి ఉత్తమోత్తముడు. దీనులపాలిటి పెన్నిధి. ఈయనను భారతజాతి మరువజాలదు" అని గాంధిది.

"ఇట్టి ఉదారపురుషు డస్తమించాడంటే నమ్మడానికే వీలులేదు" అని నెహ్రూ తమగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.


సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు

సకలవిధములైన చర్మవ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

పడిపోయిన కాళ్లు చేతులకు, తిమ్మిరి వాతానికి అమోఘమైనమందు—

ఇంతకు మించినది భూలోకంలో లేదు—

★

వారం మందు రు 5 లు

★

బొమ్మా కేశవులు, పక్షవాత స్పెషలిస్టు, సంతపేట, నెల్లూరు.



డొంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

దీ ట్రాపికల్ ఇన్‌షూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు - ఢిల్లీ.

అధ్యక్షుడు : శ్రీయుత్. సుభాష్‌చంద్రబోస్.


స్థాపించిన డైరక్టర్లు : పండిట్ మోతీలాల్ నెహ్రూ, హకీం అజ్మల్‌ఖాన్, డాక్టరు. యమ్. ఎ. అన్సారి, శ్రీయుత్. యస్. శ్రీనివాస అయ్యంగారు.

మా కంపెనీ తరఫున ప్రతినిధులుగా పనిచేయుటకు పలుకుబడిగల వారిని దరఖాస్తులు పంపమని కోరుచున్నాము. కమీషన్ ధారాళముగా నివ్వబడును. మొదటి సంవత్సరము జయప్రదముగా పనిచేయువారికి ఉద్యోగము ఖాయముగ అవకాశముండును.

వివరములకై యీక్రింది వారికి వ్రాయుడు:—

కె. యస్. రామమూర్తి, యం. ఎ.,

బ్రాంచి సెక్రటరీ, నెం 160. మౌంట్ రోడ్డు మద్రాసు.




వివరములకు:

ఫేమస్సు టాకీ ... స్సు

2/159. ...